రాక్షసుడు

టెంపోరావ్

షుగర్ మిల్స్ అసోసియేషన్ సభ్యులు అడ్యార్ గేటు హోటల్లో సమావేశమయ్యారు. ఆనాటి సమావేశానికి ప్రెసిడెంట్ కామరాజు.

కామరాజు పేరుపొందిన పారిశ్రామిక వేత్త. అతడికి దేశమంతటా షుగర్ మిల్సు, సిమెంటు ఫ్యాక్టరీలు, టెక్స్టయిల్ మిల్సు వున్నాయి. పేద కుటుంబంలో పుట్టిన కామరాజు అనేక అడ్డంకులు దాటి కోటీశ్వరుడయ్యాడు.

ఆ సమావేశ సమయంలో ఒక మిత్రుడు పటేల్ నీ, అతడి భార్యను కామరాజుకు పరిచయం చేశాడు.

విశాలమైన హాల్లో ఆహ్లాదకరంగా వుంది. ఏర్ కండిషండ్ హాల్లో లైట్లు వెల్గుతున్నాయి.

"ఈయన గురించి మీరు వినివుండరు" అన్నాడు మిత్రుడు రామనాథన్.

కామరాజు ఎదురుగా వున్న భార్యాభర్తల వైపు

చూశాడు. ఆమె చాలా అందంగా వుంది.

"వినలేదు" అన్నాడు కామరాజు.

"ఈయన బాబూరావు పటేల్, ఆమె అతని భార్య" పరిచయం చేశాడు రామనాథన్.

"మిమ్మల్ని కల్సుకున్నందుకు చాలా సంతోషం. సమావేశం ముగిశాక మాయమైపోకండి. మీతో మాట్లాడాలి" అన్నాడు కామరాజు.

"మీ గురించి ఎంతో విన్నాను, సార్. మీకెన్నో ఫ్యాక్టరీలు వున్నాయి. మాకు ఉన్నది ఒకే ఒక షుగర్ మిల్" అన్నాడు పటేల్, వినయంగా.

"మీ షుగర్ మిల్ చాలా పెద్దది. బొంబే వచ్చినపుడు మీ మిల్ గురించి చాలా విన్నాను" అన్నాడు కామరాజు.

సమావేశం ముగిసింది. పటేల్ తన భార్యతో వెళ్ళి కామరాజును కల్సుకున్నాడు.

"మీ కోసమే చూస్తున్నాను" అన్నాడతను.

"ఏదో మాటవరసకి మీరలా అన్నారేమో అనుకున్నాను!" అన్నాడు పటేల్ నవ్వుతూ.

"నేను తేలిగ్గా మాటలను వాడను. నేను యేదేనా అంటే ఐ మీన్ యిట్" అన్నాడు కామరాజు.

హాల్లోనుంచి ముగ్గురూ హోటల్ ముందుకు నడిచారు. సమీపంలో మెర్సిడిస్ కారు సిద్ధంగా వుంది.

"మాట్లాడాలంటే మనం స్థిమితంగా ఒకచోట కూర్చోవాలి. మా ఇంటికి పోదాం పదండి" అన్నాడు కామరాజు.

"మా గది ఈ హోటల్లోనే వుంది. అక్కడకు మీరు దయచేయండి" అంది సుజాత.

"మా యిల్లు ఈ హోటల్ కంటె పదిరెట్లు బాగుంటుంది. నువ్వే చూస్తావు" అన్నాడు కామరాజు.

"అలాగే వెళ్దాం, పదండి" అన్నాడు పటేల్.

కామరాజు ముందు సీటులో కూర్చుని వాళ్ళిద్దర్నీ వెనక కూర్చోమన్నాడు. డ్రయివర్ కారును పోనిచ్చాడు.

"మీరు నాగ్ పూర్ వచ్చి, మా అతిధిగా వుండాలి" అన్నాడు పటేల్.

"తప్పక వస్తాను. మీరు మా యింట్లో వుండండి. కావలసినన్ని గెస్టురూమ్స్ వున్నాయి" అన్నాడు కామరాజు.

పటేల్ ఓరగా తన భార్యవైపు చూశాడు. సుజాతను అతను ప్రేమించి పెళ్ళాడాడు. తండ్రి చనిపోయాక పటేల్ షుగర్ మిల్సుకి అధిపతి అయ్యాడు. అతడి వయస్సు 28 వుండొచ్చు. భార్య అతడికంటె ఐదేళ్ళు చిన్నది. ఆమె బొంబేలో బి.ఎ. పాసయింది.

సుజాత ఏమీ మాట్లాడకుండా కూర్చుంది. ఒక గేటువైపు కారు మెల్లిగా కదిలింది. ఇరవైమంది సెక్యూరిటీ మనుషులు గేటు బయట కాపలా వున్నారు. అందరి చేతుల్లోనూ రైఫిల్స్ వున్నాయి.

"వీళ్ళందరూ మా సెక్యూరిటీ గార్డ్సు. డబ్బున్న వాళ్ళ గతి యింతే. సెక్యూరిటీ గార్డ్సు, బాడీ గార్డ్సు వాళ్ళకు కావాలి" అన్నాడు కామరాజు.

"కార్మికుల అల్లర్లు ఇక్కడ ఎక్కువగా వున్నాయా?" ప్రశ్నించాడు పటేల్.

"అవి ప్రతిచోటా వుంటాయి. యెంత యిచ్చినా

యింకా యెక్కువగా కావాలని కార్మికులు అడుగుతూనే వుంటారు. వాళ్ళు లేకుండా మనం ఫ్యాక్టరీలను నడపలేం. అందువలన వాళ్ళు అడిగిన దానిలో కొంతైనా యిచ్చి వాళ్ళను పనిలోకి రప్పించాలి" అన్నాడు కామరాజు.

"యూ ఆర్ రైట్, సార్" అన్నాడు పటేల్.

పోర్టికోలో కారు ఆగింది. తెల్లటి యూనిఫామ్‌లో వున్న నలుగురు నౌఖర్లు కారు వద్దకొచ్చారు.

ఒక యూనిఫామ్‌డ్ నౌఖరువైపు కామరాజు చూశాడు.

"వీళ్ళిద్దర్నీ రాయల్ గెస్టురూమ్స్‌లోకి తీసుకువెళ్ళు!" అన్నాడతను.

కామరాజు నవ్వుతూ పటేల్, సుజాతలవైపు చూశాడు.

"మీకు బెస్టు రూమ్ యిస్తున్నాను. అక్కడకు వెళ్ళి కాస్సేపు విశ్రాంతి తీసుకోండి. సరిగ్గా ఏడింటికి బార్రూమ్‌లో కలుసుకుందాం" అన్నాడు కామరాజు.

"అలాగే, సార్" అన్నాడు పటేల్.

యూనిఫామ్‌డ్ నౌఖరు వాళ్ళను రాయల్ గెస్టు రూమ్స్‌లోకి తీసుకు వెళ్ళాడు. డ్రాయింగ్ రూమ్, పడగ్గది, బాత్‌రూమ్ అఖండంగా వున్నాయి.

పెద్ద డబుల్ కాట్, పైన ఫోమ్ పరుపులు, వెల్వెట్ దుప్పట్లు; డ్రాయింగు రూమ్‌లో ఖరీదైన సోఫాలు. గోడలకు అనేక పెయింటింగ్స్ వేళ్ళాడుతున్నాయి. స్వర్గంలా వుందక్కడ.

పటేల్ టైము చూశాడు. నాలుగు దాటింది. మరో మూడు గంటలు గడిచాక తను కామరాజుతో మాట్లా

డాలి. అంతవరకూ యీ గదుల్లో వుండాలి.

యూనిఫామ్డ్ నౌఖరు వాళ్ళవైపు వినయంగా చూశాడు.

"మీ కేదేనా కావాలా, సార్?" అడిగాడు.

"వద్దు," అన్నాడు పటేల్.

నౌఖరు శల్యూట్ చేసి బయటకు వెళ్ళిపోయాడు.

"మన హానీమూన్ కి మనం కాశ్మీర్ వెళ్ళాం. ఇక్కడకు వచ్చుండవలసింది" అన్నాడు పటేల్ నవ్వుతూ.

సుజాత తీయగా నవ్వింది.

"కాశ్మీర్ లో వున్నది ప్రకృతి సౌందర్యం. ఈ గదిలో మనం చూసేది ధనం యివ్వగలిగిన అలంకారం" అందామె.

అతడు భార్యవైపు చిరునవ్వుతో చూశాడు.

"కామరాజుగారు సాధారణంగా ఎవర్నీ యింటికి రమ్మనరు. మనల్ని రమ్మనడంలో ఏదో విశేషం వుండి వుండాలి!" అన్నాడతను.

"ఇంత డబ్బంటే నా కెంతో భయం" అందామె.

"ఆయన కెంత డబ్బుందో నీకు తెలుసా?"

"తెలియదు" అందామె.

"ఇండియాలోని ధనవంతుల్లో ఆయన ఒకరు. ఆయనకు దేశమంతటా ఫ్యాక్టరీలు వున్నాయి. వెరీ వెరీ బిగ్ మేన్" అన్నాడు పటేల్.

"ఎంత పెద్దవాడో చూద్దాం" అందామె.

2

ఏర్ కండిషండ్ బాత్రూమ్‌లోని ఫ్లోరసెంట్ లైట్లు ప్రకాశవంతంగా వెలుగుతున్నాయి.

బాత్రూమ్‌లోకి వచ్చిన పటేల్, సుజాతలను కామ

రాజు నవ్వుతూ ఆహ్వానించాడు.

"ఈమె నా కూతురు రాధ" అన్నాడు కామరాజు.

"మిస్టర్ పటేల్ అండ్ హిస్ వైఫ్" అన్నా డతను.

రాధ నవ్వుతూ పటేల్‌తో, అతడి భార్యతో కర చాలనం చేసింది. నలుగురూ ఫోమ్ సోఫాల్లో కూర్చు న్నారు. బార్రూమ్‌లో చల్లగా, హాయిగా వుంది.

తెల్లటి యూనిఫామ్‌లో వున్న నౌఖరు వాళ్ళ దగ్గర కొచ్చాడు.

"మీరేం తీసుకుంటారు?" అడిగాడు కామరాజు.

"లిమ్కా" అంది రాధ.

"నాకూ అదే" అంది సుజాత.

"ఆడవాళ్ళకు లిమ్కా, మాకు స్కాచ్, రాయల్ శల్యూట్ విస్కీ" అన్నాడు కామరాజు.

నౌఖరు వెళ్ళిపోయాడు. గోల్డు కేసు తెరిచి కామ రాజు అతడికి అమెరికన్ సిగరెట్ యిచ్చాడు. ఇద్దరూ సిగరెట్లు గోల్డు లైటర్‌తో వెలిగించారు.

"ఈ రీగన్ సిగరెట్ చాలా బాగుంది" అన్నాడు పటేల్.

"అమెరికాలో, రీగన్ సిగరెట్లు వెలువడి రెండు నెలలు అయింది. ప్రెసిడెంట్ రీగన్ యీ సిగరెట్లే కాలుస్తాడు" అన్నాడు కామరాజు.

"ఈ సిగరెట్లు మీ కెలా వస్తున్నాయి?" అడిగాడు పటేల్ అమాయకంగా.

కామరాజు గంభీరంగా నవ్వాడు.

"అమెరికాలో కొత్తగా వచ్చిన ప్రతి వస్తువూ నాకు పదిహేను రోజుల్లోపల పంపబడుతుంది. న్యూయార్క్‌లో

మా ఆఫీసు వుంది. ఆ ఆఫీసును నడిపే ఎడ్వర్డు జె. రోబిన్సన్ అంతా చూస్తాడు" అన్నాడు రామరాజు.

స్కాచ్ విస్కీ వచ్చింది. పటేల్, రామరాజు తాగడం ప్రారంభించారు. రాధ, సుజాత లిమ్కా సేవిస్తున్నారు.

"మిస్టర్ పటేల్, మనం నైజీరియాలో ఒక షుగర్ ఫ్యాక్టరీ పెట్టాలి" అన్నాడు రామరాజు.

"అక్కడ యేం లాభం సార్?" అడిగాడు పటేల్.

"మిస్టర్ పటేల్, నేను నైజీరియా వెళ్లాను. ఆ దేశం ప్రెసిడెంట్ నా ఫ్రెండ్. అక్కడ పెద్ద షుగర్ ఫ్యాక్టరీ పెట్టమని నన్నెంతగానో అడిగాడు. చూస్తానన్నాను" అన్నాడు రామరాజు.

"అయితే అక్కడ మీరొక ఫ్యాక్టరీని పెట్టండి" అన్నాడు పటేల్.

"ఒక కండిషన్ మీద అక్కడ ఫ్యాక్టరీ పెడతాను. నా వయసు యాభై దాటింది. నేను నైజీరియాకు తరచు వెళ్ళలేను. నువ్వు వెళ్తానంటే నేను ఫ్యాక్టరీ పెడతాను. నువ్వు వూరికే వెళ్ళొద్దు. అక్కడ మనకొచ్చే లాభాల్లో నీకు సగం యిస్తాను" అన్నాడు రామరాజు.

"ఎంత లాభం వస్తుంది?"

"సాలుకు కనీసం రెండు కోట్లు" అన్నాడు రామరాజు.

పటేల్ వులిక్కిపడ్డాడు. రామరాజు చెప్పినట్లు చేస్తే తనకు సాలుకు కోటి రూపాయలు వస్తుంది. గొప్ప ఆదాయం!

"నేను తరచు నైజీరియా వెళ్ళి వస్తూంటాను"

అన్నాడు పటేల్.

"చాలా సంతోషం. మిషనరీకి వెంటనే ఆర్డరు యిస్తాను" అన్నాడు కామరాజు.

పది దాటింది. వాళ్ళింకా తాగుతూనే వున్నారు. పటేల్ బాగా నిషాలో వున్నాడు.

"సుజాతా, నువ్వూ రాధ వెళ్ళి డిన్నర్ తీసుకుని పడుకోండి. నీ భర్త తర్వాత నీ గదికొస్తాడు" అన్నాడు కామరాజు.

"నేను నిద్రపోతే లేవలేను" అంది సుజాత.

"డోంట్ బాదర్. తలుపు మూసి లాక్ చేయి! తాళం తెచ్చుకొని నీ భర్త వస్తాడు" అన్నాడు కామరాజు.

"గుడ్ ఐడియా" అందామె.

సుజాతను డైనింగ్ హాలుకి రాధ తీసుకుపోయింది. ఇద్దరూ డిన్నర్ తీసుకున్నారు. సుజాత తనగదికి రాధతో వెళ్ళింది.

ఇద్దరూ కాసేపు మాట్లాడారు.

"నాకు నిద్ర వస్తోంది" అంది సుజాత.

"హాయిగా పడుకో! నేను బయట లాక్ చేసి వెళ్ళిపోతాను. తాళంచెవిని నీ భర్త కిస్తాను" అంది రాధ.

"ఫైన్ ఐడియా" అంది సుజాత.

3

కామరాజు, పటేల్ యింకా తాగుతున్నారు. రాధ వాళ్ళ ముందుకొచ్చింది. అతడివైపు నవ్వుతూ చూసింది.

"మీ భార్య నిద్రపోతోంది. గదికి తాళం వేశాను. ఇదుగో తాళంచెవి," అని ఆమె తాళంచెవిని అతడికిచ్చింది.

నిషాలో వున్న పటేల్ తాళం చెవిని తన జేబులో పడేసుకున్నాడు.

“నాన్నా, నేను వెళ్ళి పడుకుంటాను” అంది రాధ.

“పడుకో అమ్మా” అన్నాడు కామరాజు.

రాధ వెళ్ళిపోయింది. సోఫాలో పడుకుని వున్నాడు పటేల్. కామరాజు మామూలుగానే వున్నాడు. ఎంత విస్కీ తాగినా అతడిమీద పని చేయదు.

అతడు టైమ్ చూశాడు. పదకొండు దాటింది. కామరాజు యూనిఫామ్డ్ నౌఖర్ని పిల్చాడు. అతడు దగ్గరగా వచ్చాడు.

“మస్తాన్!” పిల్చాడతను.

“సార్,” అన్నాడు నౌఖరు.

“అతడు నిద్రపోతున్నాడు. లేస్తే మళ్ళా అతనికి విస్కీ యియ్యి. అతడు కదలకుండా యిక్కడే పడుకోవాలి” అన్నాడతను.

“అతడు లేస్తే నొక్కేస్తాను, సార్. విస్కీ నోట్లో పోసి పడుకోబెడతాను” అన్నాడు మస్తాన్.

“గుడ్,” అని కామరాజు సోఫాలోంచి లేచాడు.

బాత్రూమ్‌లో నిలబడి కామరాజు సిగరెట్ వెలిగించాడు. అతడి చెయ్యి జేబులోకి వెళ్ళింది. తాళంచెవుల గుత్తి వుందక్కడ!

బాత్రూమ్‌లోంచి అతడు డైనింగ్ హాల్లోకి వెళ్ళాడు. కుర్చీలో కూర్చున్నాడు. యూనిఫామ్డ్ నౌఖరు దగ్గరకొచ్చాడు.

“గెట్ మై డిన్నర్” అన్నాడతను.

అతడు అరగంటపాటు తృప్తికరంగా తిన్నాడు. టైమ్ చూశాడు. పన్నెండు కావస్తోంది. సుజాత యీ

పాటికి నిద్రపోతూ వుంటుంది!

పన్నెండు తర్వాత రామరాజు రాయల్ గెస్టురూమ్స్ వైపు నడిచాడు. జేబులో వున్న తాళంచెవుల గుత్తిని పైకి తీశాడు. ప్రతి తాళంచెవి మీద గది నంబరు వుంది. అతడు తలుపు లాక్ తెర్చి మెల్లిగా లోపలకు వెళ్ళాడు.

తలుపును మూశాడు. పడగ్గదిలోకి మెల్లిగా నడిచాడు. జీరోవాట్ బల్బు వెల్తుతోంది. డబుల్ కాట్ మీద ఆమె పడుకుని వుంది!

ఆమె పరుపు దగ్గరగా వెళ్లాడు. జీరోవాట్ బల్బును ఆఫ్ చేశాడు. గదిలో చాలా చీకటిగా వుంది. చీకట్లో తడువుకుంటూ అతడు పరుపుమీద పడుకున్నాడు.

మెల్లిగా ఆమె దగ్గరగా జరిగాడు. ఆమె శరీరం అతడికి తగులుతోంది. అతడి వొళ్ళు వేడెక్కుతోంది. ఆమె పెదిమలను ఉద్రేకంతో ముద్దెట్టుకున్నాడు.

ఆమె మేల్కొలేదు. అతడిని దూరంగా తోసెయ్యలేదు.

అతడామెను మళ్ళా ముద్దెట్టుకున్నాడు.

"ఇంత ఆలస్యంగా వచ్చారా?" అందామె.

మళ్లా ఆమె నిద్రలోకి జారిపోయింది.

నిద్రమత్తులో ఆమె యేదో అడిగి మళ్లా పడుకుంది. ఆమెమీద చెయ్యివేసి దగ్గరగా అతడు లాక్కున్నాడు. చీకట్లో ఆమె రూపం కపడ్డంలేదు.

మళ్లా ఆమె పెదిమలను అతడు ముద్దెట్టుకున్నాడు.

రెండు గంటల దాకా అతడు ఆమె పక్కనే వున్నాడు. తనివితీరా స్వర్గసుఖాన్ని అనుభవించాడు.

అతడు కిందకు దిగాడు. తన దుస్తులను సరిచేసుకున్నాడు. జీరోవాట్ బల్బు స్విచ్ ఆన్ చేశాడు. ఆమె

గాఢ నిద్రలో వుంది.

క్షణకాలం ఆమెవైపు చూసి అతడు పరుపుదగ్గరగా వెళ్ళాడు. నగ్నంగా వున్న శరీరంమీద దుప్పటి కప్పేశాడు.

మెల్లిగా బయటకు నడిచాడు. తలుపు మూసి తాళం వేశాడు. బాత్రూమ్‌లోకి చేరుకున్నాడు. అక్కడ మస్తాన్ తప్ప మరెవ్వరూ లేరు.

"మస్తాన్, ఇతను యింకా నిద్రపోతున్నాడా?" ప్రశ్నించాడతను.

"ఒకే నిద్ర, సార్."

నిద్రపోతున్న పటేల్ వైపు కామరాజు మౌనంగా చూశాడు.

"ఇతడిని మోసుకెళ్ళి ఆ గదిలో భార్య పక్కనే పడుకోబెట్టు" అన్నాడతను.

"అలాగే సార్," అన్నాడు మస్తాన్.

4

ఆమె లేచేసరికి ఏడు దాటింది. పక్క పడుకున్న భర్తవైపు ఆమె నవ్వుతూ చూసింది. అతను పాంటు, స్లాక్‌లో వున్నాడు. గాఢ నిద్రలో వున్నాడు.

ఆమె కిందకు దిగింది. బూట్లు, సాక్స్ మంచం కింద వున్నాయి. తన భర్త నైట్ డ్రెస్ వేసుకోకుండా పడుకోవడం విచిత్రంగా వుంది.

రాత్రి అతడామెను లేపాడు. ఆమె మెల్లిగా జ్ఞాపకం తెచ్చుకుంటోంది. జరిగినదంతా గుర్తు తెచ్చుకుని ఆమె తనలో తాను నవ్వుకుంది.

బాగా తాగి భర్త తన గదిలోకి వచ్చాడు. తన కోర్కె తీర్చుకొని అతడు నిద్రపోయి వుండాలి. అతడు

ఎప్పుడు లేస్తాడో!

తలుపును యెవరో తట్టారు. ఆమె వెళ్ళి తలుపు తెర్చింది.

తెల్లని యూనిఫామ్‌లో వున్న నౌఖరు బయట నిలబడి వున్నాడు.

"కామరాజుగారు బ్రేక్ ఫాస్టుకు డైనింగ్ రూమ్‌కి వెళ్తున్నారు. సిద్ధంగా వుంటే మిమ్మల్ని రమ్మన్నారు" అన్నాడతను.

"ఆయనింకా లేవలేదు, పడుకునే వున్నారు" అందామె.

"మీకేదేనా గదికి పంట్రమ్మంటారా?"

"హాట్ కాఫీ" అందామె.

అతడు వెళ్ళిపోయాడు. ఆమె బాత్ రూమ్‌లోకి వెళ్ళింది. కొత్త బ్రష్‌లు, టూత్ పేస్టు అక్కడున్నాయి. ఆమె పళ్ళు తోముకుని, ముఖం కడుక్కొని, తువ్వాల్తో తుడుచుకుంటూ హాల్లోకి వెళ్ళింది. యూనిఫామ్ నౌఖరు ఒక ట్రేను తెచ్చి ముందున్న టీపాయిమీద పెట్టాడు. అతడు మౌనంగా వెళ్ళిపోయాడు.

కప్పులో ఆమె కాఫీ కలుపుకొని తాగింది. కాఫీ చాలా బాగుంది. రెండు కప్పుల కాఫీ వుషారుగా తాగిందామె. మరో టీపాయ్‌మీద రెండు దినపత్రికలు వున్నాయి. ఒక పత్రికను తీసి ఆమె చదువుతూ కూర్చుంది.

తలుపు తోసుకుని కామరాజు హాల్లోకి వచ్చాడు. ఆమె వైపు నవ్వుతూ చూశాడు. అతడు పంచ, సిల్కు జుబ్బాలో వున్నాడు.

"గుడ్ మోర్నింగ్, మిసెస్ పటేల్!" అన్నాడతను.

"గుడ్ మోర్నింగ్ సార్," అందామె.

"ఇంకా అతడు లేవలేదా?"

"ఎక్కువగా తాగేరేమో క్రితం రాత్రి, గాఢ నిద్రలో వున్నారు" అందామె.

అతడు ఆమె కెదురుగా వున్న సోఫాలో కూర్చున్నాడు. ఆమెవైపు సూటిగా చూశాడు.

"నీలాంటి చక్కటి భార్య అతడికి దొరికినందుకు నాకు సంతోషంగా వుంది."

ఆమె తీయగా నవ్వి వూరుకుంది.

"నిన్న రాత్రి పదకొండుదాకా మేం మాట్లాడాం, విస్కీ సేవిస్తూ. తర్వాత యిద్దరం డిన్నర్ తీసుకున్నాం. అతడు తన గదిలోకి వెళ్ళిపోయాడు. నేను నా గది కెళ్ళి నిద్రపోయాను" అని అతడామెవైపు సూటిగా చూశాడు.

"ఆయనెప్పుడొచ్చారో నాకు గుర్తులేదు. నేను గాఢనిద్రలో వున్నాను" అందామె.

కామరాజు మెదడులో ఆలోచనలు సాగుతున్నాయి. భర్తకు బదులు తను గదిలో కొచ్చినట్లు ఆమె గుర్తించలేదు! అది అన్నివిధాలా మంచిదే!

అతడు సోఫాలోంచి లేచాడు.

"నా ఆర్ట్ గాలరీ చూద్దువుగాని రా!"

"ఆయన లేచాక యిద్దరం వస్తాం" అందామె.

"అతడిని లేపేయి!"

"వద్దు, పడుకోనీయండి. కాస్సేపట్లో ఆయనే లేస్తారు" అందామె.

"మా కారులో మీ రిద్దరూ మహాబలిపురం వెళ్ళి రావచ్చు. అక్కడికి వెళ్ళాలన్నావుగా!"

"థాంక్స్, అలాగే వెళ్తాం" అందామె.

కామరాజు ఆలోచిస్తూ బయటకు నడిచాడు. వెనకనే వెళ్ళి ఆమె తలుపు మూసింది. పడగ్గదిలోకి నడిచింది.

నిద్రపోతున్న భర్తను తట్టి లేపింది. ఎంత లేపినా అతడు లేవలేదు!

విసుగ్గా ఆమె హాల్లో కెళ్ళి పెద్ద సోఫాలో పడుకుని పేపరు చదవసాగింది. ఏదో ఆలోచిస్తూ పేపర్ని టీపాయ్‌మీద పడేసింది. క్రితం రాత్రి గది కొచ్చి తనతో అంత హుషారుగా వున్న భర్త అంతలా ఎందుకు నిద్రపోతున్నాడు?

గదిలో కూర్చుని అతడు మళ్ళా తాగాడా? ఆమె హాలూ, పడగ్గదీ వెతికి చూసింది. గ్లాసులు వున్నాయి కాని విస్కీ బాటిల్ కనిపించలేదు.

తనతో ఎక్కువసేపు కాలం గడిపి అతడు అలసిపోయేడేమో! ఆమె మళ్ళా హాల్లోకి నడిచింది. పొడుగాటి సోఫాలో పడుకుంది.

నిమిషాలు గడుస్తున్నాయి. టెలిఫోన్ మ్రోగింది. ఆమె వెళ్ళి రిసీవర్ని అందుకుంది.

"హాలో," అందామె.

"సుజాతా, నేను, కామరాజు స్పీకింగ్!" అన్నాడతను అటువైపు నుంచి.

"చెప్పండి" అందామె.

"మా యింట్లో నీకు సౌకర్యంగా వుందిగా" ప్రశ్నించాడు కామరాజు.

"ఏమిటా ప్రశ్న సార్! మీ యిల్లు ఇంద్రభవనంలా వుంది. ఇక్కడ కొకసారి వస్తే వెళ్ళ బుద్ధికాదు" అందామె.

"అయితే వెళ్ళకు, యిక్కడే వుండిపో! నాగ్‌పూర్‌లో వున్న మీ ఫ్యాక్టరీని యిక్కడుండే మీరు నడపొచ్చు" అన్నాడతను.

"మీలా డజన్ల మిల్స్, ఫ్యాక్టరీలుంటే యిక్కడనుంచే నడపొచ్చు. మాకున్నది అదొక్కటే. అందువలన మేం అక్కడే వుండాలి" అందామె.

"డోంట్ వర్రీ! నేను పనిమీద బయటకు వెళ్తున్నాను. సాయంత్రం తిరిగివస్తాను. పటేలుతో చాలా మాట్లాడాలి. అతడిని యిక్కడే వుండమను."

"నిద్రలేచాక చెప్తాను" అందామె.

"బైబై" అని కామరాజు రిసీవర్ని పెట్టేశాడు.

5

అతడు గోచీ పోసి కట్టిన గ్లాస్కో పంచ, సిల్కు జుబ్బా ఫ్లోరసెంట్ లైట్ల కాంతిలో మెరుస్తున్నాయి.

రాధ, సుజాత, పటేల్ అతడి కెదురుగా ఫోమ్ సోఫాల్లో కూర్చున్నారు. పటేల్ అరగంట క్రితం లేచాడు. కామరాజు అతడిని లేపాడు. మొహం కడుక్కొని అతడు హాల్లోకొచ్చాడు. భార్యతో మాట్లాడే అవకాశం అతడికి చిక్కలేదు. హాల్లో కామరాజు, రాధ వున్నారు. అందరూ కలిసి బాత్రూమ్‌కి చేరుకున్నారు.

రాయల్ శల్యూట్ విస్కీని యిద్దరూ సేవిస్తున్నారు. రీగన్ సిగరెట్లు కాలుస్తున్నారు. రాధ, సుజాత కాంపాకోలా సిప్ చేస్తున్నారు.

పటేల్ గ్లాసు ఖాళీ అయింది. కామరాజు నౌకర్ని పిల్చి గ్లాసులో విస్కీ పోయమన్నాడు.

సుజాత అతడివైపు నవ్వుతూ చూసింది.

"ఆయనచేత మీరు యెక్కువగా తాగించేస్తున్నారు.

మీ గ్లాసులోని విస్కీ అలాగే వుంది!" అందామె.

"అతడు యువకుడు. ఎంత తాగినా అతడు లోపల యిముడ్చుకోగలడు. నేను ముసలాడిని. ఎక్కువగా తాగలేను" అన్నాడు కామరాజు.

"మీరు ముసలివారు కాదు. మీ వయస్సుకు మీరు చాల బలిష్ఠంగా వున్నారు" అన్నాడు పటేల్.

"నిన్న మీరు ఎంత తాగేరో కాని రోజంతా నిద్ర పోయారు" అంది సుజాత.

పటేల్ ఆమెవైపు చిరాగ్గా చూశాడు.

"సుజాతా, డోంట్ బాదర్. నేనెంత తాగినా చావను!" అన్నాడు పటేల్.

నైజీరియాలో తను పెట్టబోయే షుగర్ మిల్స్ గురించి కామరాజు చెప్పసాగాడు.

"సంవత్సరం పొడుగునా ఆ ఫ్యాక్టరీ పని చేస్తూ వుంటుంది. మిల్స్‌కు కావలసిన చెరకును మనమే పంపిస్తాం."

"ఎక్సలెంట్" అన్నాడు పటేల్.

పది దాటింది. రాధ పక్కనున్న సుజాతవైపు చూసింది.

"వీళ్ళింకా యింకా తాగుతూనే వుంటారు. మనం వెళ్ళి భోజనం చేద్దాం, పదండి" అంది రాధ.

"నాకు ఆకలిగా లేదు, మీరు వెళ్ళండి" అంది సుజాత.

తన భర్తతో చివరిదాకా కూర్చోవాలని సుజాత ఆశ. తను పక్కనుంటే అతడు కొంచెం తగ్గించి తాగుతాడని ఆమె నమ్మకం.

"ఆమె పిలుస్తూంటే రానంటావేమిటి? గో అండ్

యీాటే! తాగుతూ ఎన్నో వ్యాపార విషయాలూ మేం మాట్లాడుతూ వుంటాం" అన్నాడు పటేల్.

"మీరు ఎక్కువగా తాగనంటే నేను వెళ్ళి భోజనం చేసి, పడుకుంటాను" అందామె.

పటేల్ ఆమె చేతిలో చెయ్యి వేశాడు.

"వెళ్ళి భోంచేసి పడుకో! నేనొచ్చి నిన్ను లేపు తాను" అన్నాడు పటేల్.

"నాకు కావలసింది నన్ను లేపడం కాదు. మీరు ఎక్కువగా తాగకపోవడం" అందామె.

"నేను ప్రామిస్ చేస్తున్నాను. ఎక్కువగా తాగను" అన్నాడతను.

రాధ, సుజాత బాత్రూమ్‌లోంచి వెళ్ళిపోయారు. పటేల్ ఎదురుగా వున్న కామరాజువైపు చూశాడు.

"క్షమించండి. భార్య భర్తకి ఒక పిధమైన బెస్టు!"

"పటేల్, అలా అనకు! రెండేళ్ళ క్రితం నా భార్య భానుమతి మరణించింది. ఆమె మూలంగా నేనింత ఎదిగాను. ఆమె పోయాక ఆడవాళ్ళవైపు చూడ్డం మానేశాను" అన్నాడు కామరాజు.

"గ్రేట్ లవ్ సార్" అన్నాడు పటేల్.

"మాది గ్రేట్ లవ్! ఆమె నాకోసం జీవించేది. అటువంటి స్త్రీని నేను మళ్ళా చూడను. ఆమెనే స్మరిస్తూ యీనాడు జీవిస్తున్నాను."

"ఆమెను నేను చూడలేదు, కాని మీరు చెప్పింది విన్నాక ఆమె ఒక దేవతలా నాకు అనిపిస్తోంది."

పటేల్ గ్లాసు ఖాళీ అవగానే నిండుతోంది. ఇద్దరూ తాగుతున్నారు' కామరాజు కొద్దిగా, పటేల్ ఎక్కువగా!

పదకొండు కావస్తోంది. పటేల్ సోఫామీద పడి పోయాడు. కళ్ళు మూసుకుని నిద్రపోతున్నాడు.

కామరాజు పిలుపు విని మస్తాన్ దగ్గరకు వచ్చాడు.

"మస్తాన్, ఆమె పడుకుందో, లేదో వెళ్ళి చూసిరా" అన్నాడు కామరాజు.

మస్తాన్ డైనింగ్ హాల్లోకి వెళ్ళాడు. అక్కడ యెవ్వరూ లేరు. అతడు వేగంగా రాయల్ గెస్టు రూమ్సుకి వెళ్ళాడు. తలుపును తట్టాడు.

కాస్సేపట్లో తలుపు తెరవబడింది. మేక్సీ ధరించిన సుజాత అతడివైపు చూసింది.

"మీకేదేనా కావాలా?" అడిగాడతను.

"ఏమీ అక్కరలేదు. నేను పడుకుంటాను" అందామె.

ఆమె తలుపు మూసింది. అతడు బాత్రూమ్‌లోకి పరుగెత్తాడు.

"ఆమె యింకా పడుకోలేదు సార్. పడుకుంటానని నాతో అన్నారు" అన్నాడు మస్తాన్.

"గుడ్" అన్నాడు కామరాజు.

అతడు సిగరెట్ వెలిగించాడు. పొగవదుల్తూ మస్తాన్ వైపు చూశాడు.

"మస్తాన్, ఇతడి సంగతి నువ్వు చూసుకో!"

"అలాగే సార్" అన్నాడు మస్తాన్.

అతడు మూడు బడా పెగ్స్ విస్కీ సేవించాడు. చాలా హుషారుగా వుంది. మెల్లిగా అతను డైనింగ్ రూమ్‌లోకి నడిచాడు. కుర్చీలో కూర్చున్నాడు.

మెల్లిగా డిన్నర్ తినసాగాడు. డిన్నర్ తర్వాత అరటిపళ్ళు, యాపిల్ పళ్ళు తిన్నాడు. తన గదికి వెళ్ళాడు.

దు సులుమీద బాగా సెంటు పులుముకున్నాడు. అద్దంలో తనరూపంవైపు తృప్తికరంగా చూసుకున్నాడు.

సుజాత తనకు బాగా నచ్చింది. క్రితం రాత్రి ఆమె తనకిచ్చిన ఆనందాన్ని అతను ఈ జీవితంలో మరువలేడు!

ఆలోచిస్తూ అతడు రాయల్ గెస్టురూమ్స్‌వైపు నడిచాడు. తలుపు తాళం తెర్చి లోపలకు వెళ్ళాడు. హాల్లో చీకటిగా వుంది. పడగ్గదిలోకి వెళ్ళాడు. జీరోవాట్ బల్బు వెలుగుతోంది. ఆమె పరుపుమీద పడుకుని వుంది.

అతడు దగ్గరగా వెళ్ళాడు. జీరోవాట్ బల్బ్ స్విచ్‌ని ఆఫ్ చేశాడు. గదిలో చీకటి! ఏర్ కండిషండ్ గది కావడంవలన చల్లగా వుంది.

అతడు పరుపుమీద వాలాడు. మెల్లిగా ఆమెవైపు జరిగాడు. ఆమెమీద చెయ్యి వేశాడు.

ఆమె పక్కకు జరిగి కిందకు దిగింది. మెల్లిగా వెళ్ళి లైట్ స్విచ్ నొక్కింది. ఫ్లోరసెంట్ లైట్ వెలిగింది.

పరుపుమీదున్న అతడివంక ఆమె ఆశ్చర్యంగా, కోపంగా చూసింది.

"మీరా!"

"నేనే!" అన్నాడతను.

"నిన్న రాత్రి కూడా మీరే వచ్చారా?"

"నేనే వచ్చాను. నువ్వు ఆనందంగా నాకన్నీ అందించావు" అన్నాడతను.

"మీరు పెద్దమనిషి అనుకున్నాను. మీరొక క్రూక్!" అర్చిందామె.

"నీ అందాన్ని చూశాక నాకు క్రూక్ అవాలని పించింది. నేనలా అవడానికి కారణం నీ అందం!" అన్నాడతను.

"కామరాజుగారూ, నిన్న రాత్రి యేదో జరిగి పోయింది, నాకు తెలియక. మీరు బయటకు వెళ్ళి పోండి" అందామె.

"తెగించి లోపల కొచ్చింది బయటకు పోవడానికి కాదు!" అన్నాడతను.

"అరుస్తాను! ప్లీజ్, వెళ్ళండి!"

"ఇది సౌండ్ ప్రూఫ్ గది. నువ్వు యెంత అర్చినా ఎవ్వరూ రారు. నేను చెప్పినట్లు చేస్తే నువ్వు రాణీలా జీవిస్తావు!"

"పటేల్ని మనసారా ప్రేమించి పెళ్ళాడాను. అత డిని నేను మోసం చేయను" అందామె.

"నిన్న రాత్రి అతడిని మోసం చేశావు!" అన్నా డతను.

"నేను మోసం చేయలేదు. అతడే వచ్చాడను కున్నాను. నేను మోసపోయాను" అందామె.

"అంతా జరిగిపోయాక యిప్పుడు వెనక్కు వెళ్ళడం ఎందుకు? నా భార్య చనిపోయింది. పటేల్కి భార్యగా వుంటూ నువ్వు నాకు ఆనందాన్ని యివ్వొచ్చు."

ఆమె చెవులు మూసుకుంది. అతడామె దగ్గరకు అడు గులు వేశాడు. ఆమె దూరంగా వెళ్ళింది.

"సుజాతా, యిలా రా! నన్ను ఎదిరించేవాళ్ళు యీ లోకంలో బ్రతికుండరు!" అరిచాడతను.

"మేం అమాయకులం. ఎవ్వరికీ మేం హాని చెయ్య లేదు. మమ్మల్ని మా హోటల్కి పోనీయండి"

అందామె.

"నా కోర్కె తీర్చాక వెళ్ళొచ్చు" అన్నాడతను.

"మీ కోర్కె నేను తీర్చను. కావలిస్తే నన్ను చంపి మీ కోర్కె తీర్చుకోండి! అమాయకుడైన పటేల్‌ని విస్కీతో బంధించి మీరు యిక్కడి కొచ్చారు. ఇటువంటి జీవితం మీలాంటి పెద్దలకు ధర్మం కాదు" అందామె.

అతడామెవంక సూటిగా చూశాడు.

"సుజాతా, నాకు డజన్ల మీద ఫ్యాక్టరీలు వున్నాయి. నేను కోటీశ్వరుడిని. నైజీరియాలో ఫ్యాక్టరీ స్థాపించి నీ భర్తను అక్కడకు పంపించేస్తాను. మనం యిక్కడ హాయిగా వుండొచ్చు. నువ్వేం కోరినా క్షణంలో నేను నీకు యివ్వగలను" అన్నాడతను.

ఆమె హాల్లోకి పరుగెత్తింది. తలుపు తెర్చి బాత్రూమ్‌లోకి వెళ్ళింది. సోఫాలో పడుకున్న పటేల్ మీద పడింది. అతడిని లేపడానికి ఎన్నిసార్లో తట్టింది. అతడు లేవలేదు. ఏడుస్తూ అతడిమీద పడిపోయింది.

కామరాజు అక్కడి కొచ్చి ఆమెవైపు వ్యంగ్యంగా నవ్వుతూ చూశాడు.

"నీ పటేల్ విస్కీ మత్తులో వున్నాడు. నిన్ను రక్షించడానికి అతడు లేవలేడు" అన్నాడు కామరాజు.

అతడామె చెయ్యిని పట్టుకున్నాడు.

ఆమె విదిలించుకుంది. అతడు పక్కకు పడబోయి ఆపుకున్నాడు.

"మస్తాన్, ఆమెను పట్టుకో!" అర్చాడతను.

మస్తాన్ భల్లూకపు హస్తాలు ఆమెను చుట్టేశాయి.

"ఆమెను రాయల్ గెస్టురూమ్సుకి తీసుకు వెళ్ళు"

అన్నాడు కామరాజు.

ఆమె రక్కుతోంది, గోళ్ళతో మస్తాన్ని గీకుతోంది. అయినా ఆమెను అతడు మోసుకుపోయాడు.

పడగ్గదిలోకి వెళ్ళాడు కామరాజు.

ఆమె పరుపుమీద పడుకుని వుంది. కదలకుండా మస్తాన్ ఆమెను పట్టుకున్నాడు.

మస్తాన్ సహాయంతో కామరాజు ఆమెను బలాత్కరించాడు. జంతువులా ఆమెను రేప్ చేశాడు. తన కోరిక తీరాక అతడు కిందకు దిగాడు. నగ్నంగా వున్న ఆమె వైపు చూశాడు.

"నేనంటే ఎవరో యిప్పటికేనా తెలిసిందా?" అడిగాడతను.

"నువ్వొక రాక్షసుడవు!" అందామె.

"మస్తాన్ పోదాం పద" అన్నాడతను.

మస్తాన్ మొదట బయటకు నడిచాడు. అతడు ఆమె వైపు క్రూరంగా చూశాడు.

"జరిగినదంతా నువ్వు నీ భర్తతో చెప్పుకో! నాకు భయంలేదు. దేశంలోని మంత్రులందరూ నా స్నేహితులే. నాకేమీ అవదు. కాని నువ్వు నాశనమవుతావు!" అన్నాడతను.

అతడు వెళ్ళిపోయాడు. ఆమె పరుపుమీద పడుకుని వెక్కి వెక్కి ఏడ్చింది.

కాస్సేపట్లో పచేల్ని మోసుకొచ్చి మస్తాన్ ఆమె పరుపుమీద పడేశాడు.

మస్తాన్ ఆమెవైపు అదోలా చూశాడు.

"నిన్ను నేనూ ఒకసారి చూస్తాను" అన్నాడతను.

ఆమె మస్తాన్ వైపు భయంతో చూసింది.

"పిచ్చిగా మాట్లాడకు! కామరాజుగారితో చెప్తే నీ తోలు వలుస్తారు" అందామె.

"చెప్పొద్దమ్మా!" అని అతడు బయటకు పరుగెత్తాడు.

పరుపుమీద పడుకున్న భర్తమీద పడి ఆమె వెక్కి వెక్కి ఏడ్వసాగింది.

6

మర్నాడు పొద్దుట పదింటికి పటేల్, సుజాత వాళ్ళ హోటల్ గదికి చేరుకున్నారు. పటేల్ ఆమెవైపు ఆత్రంగా చూశాడు.

"సుజాతా, నువ్వు ఎలాగో వున్నావు. నేను యేదేనా తప్పు చేశానా?" అడిగాడతను.

"లేదు" అందామె.

"అయితే నవ్వుతూ వుండు!" అన్నాడతను.

"ఇటుపైన నేను నవ్వను" అందామె.

"మైడియర్, నీకు ఏమైంది?"

"ఏమీ కాలేదు" అందామె.

"నేను ఎక్కువగా తాగానని నువ్వు కోపగించి వుంటావు. ఇటుపైన తాగను. నన్ను క్షమించు" అన్నాడతను.

"నా కోసం మీరు తాగడం మానొద్దు. మీ యిష్టమొచ్చినట్లు తాగండి" అందామె.

పన్నెండింటికి పటేల్ పనిమీద బయటకు వెళ్ళి రెండింటికి తిరిగి వచ్చాడు. ఆమె గదిలో లేదు. ఆమె యేమైంది? తలగడ కిందనుంచి యేదో కాగితం ఫాన్ గాలిలో ఎగుర్తోంది. అతడా కాగితాన్ని తెర్చి చూశాడు.

సుజాత రాసిన ఉత్తరమది. ఆ ఉత్తరాన్ని పదే పదే చదివేడతను.

"ప్రియమైన పటేల్ గారికి,

"నన్ను క్షమించండి. మనం ప్రేమించి పెళ్ళి చేసుకున్నాం. కాని అనుకోని పరిస్థితుల్లో నా శీలాన్ని నేను కోల్పోయాను. కామరాజు నన్ను బలాత్కరించాడు. దానితో నేను పతితగా దిగజారిపోయాను. మీ మొహం నేను చూడలేను.

"నన్ను మర్చిపోండి. నేను ఎక్కడికో పోతున్నాను. మళ్ళా మీకు కనిపించను. కామరాజు రాక్షసుడు, దుర్మార్గుడు. అతడితో స్నేహం చేయకండి! నన్ను ధ్వంసం చేసినట్లు అతడు మిమ్మల్ని నాశనం చేస్తాడు.

మీ

సుజాత."

ఆ ఉత్తరాన్ని పదిసార్లు చదివాడతను. అతడి కళ్ళమ్మట నీళ్ళు జల జల కారాయి.

అతడి మెదడులో ఆలోచనలు సాగుతున్నాయి. ఆమె తనను విడిచి ఎందుకు వెళ్ళిపోయింది? ఆమె ఎక్కడకు పోయింది? ఆమెకు ఏం జరిగినా అతడామెను మన్నించేవాడు. తనతో దీన్ని గురించి మాట్లాడకుండా ఆమె వెళ్ళిపోవడం అతడిని దుఃఖంలో ముంచేసింది.

"సుజాతా, నువ్వు లేకుండా నేనీ లోకంలో బ్రతకలేను! నువ్వు ఏ స్థితిలో వున్నా నిన్ను నేను ప్రేమిస్తూ వుండేవాడిని!" అని అతడు తన లోలోపల అనుకున్నాడు.

అతడు బెల్ నొక్కాడు. హోటల్ బాయ్ గదిలోకి

వచ్చాడు.

"ఏం కావాలి సాబ్?" అడిగాడు హోటల్ బాయ్.

"ఫుల్ బాటిల్ మెక్డోవల్స్ విస్కీ అండ్ సోడా" అన్నాడతను.

కాస్సేపట్లో విస్కీ బాటిల్ వచ్చింది. అతడు గ్లాసులో విస్కీ పోసుకొని సోడా కలిపాడు. తాగుతూ కూర్చున్నాడు. గంట పైగా తాగుతూనే వున్నాడు.

పర్సులో వున్న సుజాత ఫోటోవైపు అతడు ఆప్యాయంగా చూశాడు.

"సుజాతా, నీకు అన్యాయం చేసిన ఆ కామరాజుని నేను కసితో శిక్షిస్తాను. అంతవరకూ నేను నిద్రపోను" అన్నాడతను పైకి.

అర బాటిల్ పైగా అతడు తాగేశాడు.

టెలిఫోన్ మ్రోగింది. అతడు వెళ్ళి రిసీవర్ని అందుకున్నాడు.

"హలో!" అన్నాడతను.

"కామరాజు హియర్" అన్నాడతను అటువైపు నుంచి.

"మీకేం కావాలి? సుజాత యిక్కడ లేదు. నన్ను విడిచి ఆమె వెళ్ళిపోయింది" అన్నాడు పటేల్.

"ఎక్కడకు పోయింది?" అడిగాడు కామరాజు.

"మీలాంటి రాక్షసులతో ఆమెకు విసుగొస్తుంది. ఆమె దూరంగా పారిపోయింది!"

"నేను రాక్షసుడినా?" అన్నాడు కామరాజు నవ్వుతూ

"మిస్టర్ కామరాజు, మీ గురించి ఆమె నా కంతా

పుత్తరంలో రాసింది. యూ ఆర్ రియల్ డెవిల్! యూ ఆర్ బాస్టర్డు!" అర్చాడు పటేల్.

7

పటేల్ నాగ్‌పూర్ చేరుకున్నాడు. కాని అతడు ఆనందంగా లేడు. తను ప్రాణసమానంగా ప్రేమించిన సుజాత తనపక్క లేదు. ఆమె కోసం అతడు యెన్ని చోట్లో వెతికాడు. కాని ఆమె ఎక్కడా కనపడలేదు! ఆమె ఆత్మహత్య చేసుకుందేమో!

కామరాజును తను శిక్షించాలి! అతడు వెక్కి వెక్కి ఏడ్వాలి! అందుకు తనేం చేయాలి?

తోటమాలి అతడి ముందుకు వచ్చాడు.

"సార్, నేను మా వూరు వెళ్ళిపోతున్నాను" అన్నాడతను.

"మరెవరినైనా నువ్వే తీసుకురా!" అన్నాడతను.

"ఇతడికి నా పని యివ్వండి" అన్నాడు తోటమాలి.

తోటమాలి వెనక నిలబడిన వ్యక్తివైపు పటేల్ చూశాడు. చిరిగిన పాంట్, స్లాక్ ధరించాడు.

"ఇతడి పేరు విన్‌సెంట్ సార్. చాలా మంచివాడు. మీ తోటను జాగ్రత్తగా చూస్తాడు. నాకిచ్చే జీతమే అతడికివ్వండి" అన్నాడు తోటమాలి.

"వెంటనే పనిలోకి చేరమను," అన్నాడు పటేల్.

"చేరాను, సార్" అన్నాడు విన్‌సెంట్.

తోటమాలి, విన్‌సెంట్ అక్కడి నుంచి వెళ్ళిపోయారు.

పటేల్ ఆలోచిస్తూ గదిలో పచార్లు చేస్తున్నాడు. అతడి మెదడులో ఏదో టార్చిలా వెలిగింది!

కామరాజు ముద్దుల కూతురు రాధ అతడికి గుర్తుకొచ్చింది. అతడు విచిత్రంగా నవ్వాడు.

అతడి తల్లి గదిలో కొచ్చింది. అతడివైపు విచారవదనంతో చూసింది. కారు యాక్సిడెంట్‌లో సుజాత మరణించిందని అతడు తల్లితో అబద్ధమాడాడు.

"బాబూ, ఆమెను గురించి ఆలోచించి నీ మనస్సు పాడు చేసుకోకు! నువ్వింకా చిన్నవాడవు. మళ్లా పెళ్లాడొచ్చు" అందామె.

అతడు వ్యంగ్యంగా నవ్వాడు.

"అలా నవ్వుతా వెందుకురా? మీ నాన్నగారు నన్ను రెండో పెళ్ళి చేసుకున్నారు" అందామె.

"నేను మళ్లా పెళ్ళి చేసుకోనమ్మా! సుజాత కోసం శాశ్వతంగా ఒంటరిగా వుండిపోతాను" అన్నాడతను.

"ఆమెమీద నీకున్న ప్రేమ అలా చెప్పిస్తుంది. కొంత కాల మయ్యాక నువ్వే మారతావు!" అందామె.

"నాలో ఏ మార్పూ రాదమ్మా. నా హృదయంలో సుజాత రూపమే వుంది. మరెవ్వరూ అక్కడకు చేరుకోలేరు!" అన్నాడతను.

ఆమె మౌనంగా వెళ్ళిపోయింది. అతడు కిటికీ దగ్గరగా వెళ్ళి తోటలో వున్న మొక్కలవైపు చూశాడు.

కొత్తగా పనిలో చేరిన విన్సెంట్ మొక్కలకు నీళ్ళు పోస్తున్నాడు. కొంతసేపు అదంతా చూసి పటేల్ సిగరెట్ వెలిగించాడు.

కొంచెం పొగ పీల్చి సిగరెట్‌ని మూలకు విసిరేశాడు. అతడు ఆలోచిస్తున్నాడు. కామరాజుమీద తన పగ తీర్చుకోవాలి!

8

ఆగిన కారులో కూర్చుని అతడు సిగరెట్ కాలుస్తున్నాడు. రోడ్డు దీపాలు వెలుగుతున్నాయి. విస్కీ సేవించి యింట్లో కూర్చోలేక, పటేల్ కారులో తిరుగుతూ, కారును ఒక పార్కు పక్కనే ఆపుకుని కూర్చున్నాడు.

ఒక యువతి కారు పక్కకు వచ్చింది. అతడిని చూసి నవ్వింది. ఆమె అందంగా వుంది.

ఆమెకేసి అతడు సూటిగా చూశాడు.

"ఎవరు నువ్వు?"

"పేరు మాధవి. మీరు రూపాయలు యిస్తే మీరు యేం చెయ్యమన్నా చేస్తాను."

"కారులో కూర్చో" అన్నాడతను.

ఆమె కూర్చుంది. అతడు తలుపు మూసి కారును పోనిచ్చాడు. వేగంగా కారు రోడ్డమ్మట కదుల్తోంది.

"మీ యింటికా?" అందామె.

"నీతో మాట్లాడాలి" అన్నాడతను.

"చెప్పండి!"

"నువ్వు నాతో మద్రాసు రావాలి. నా సెక్రటరీగా నటించాలి."

"అలాగే చేస్తాను. నా కెంత యిస్తారు?"

"చాలా పెద్ద మొత్తం యిస్తాను. ఇటుపైన నువ్వు యిలా రోడ్డమ్మట వేటాడుతూ తిరగవలసిన అవసరం లేకుండా చూస్తాను."

"ఒప్పుకుంటున్నాను. మద్రాసు యెప్పుడు వెళ్లాలి?" అడిగిందామె.

"అదంతా తర్వాత చెప్తాను. నువ్వు ఎక్కడుంటున్నావు?"

"పాతబడిన ఒక యింట్లో వుంటున్నాను. అమ్మ నాతో వుంది."

ఒకచోట అతడు కారును ఆపాడు. పర్సులోంచి వెయ్యి రూపాయలు తీసి ఆమె కిచ్చాడు. తన పేరూ, టెలిఫోన్ నంబర్లూ వున్నా కార్డు ఆమె కిచ్చాడు.

"ఈ డబ్బు అడ్వాన్సుగా వుంచుకో. ప్రతిరోజూ కార్డులోని పై నెంబరుకి ఫోన్ చేయి. మద్రాసు ఎప్పుడు వెళ్లాలో నేను చెప్తాను."

"అలాగే సార్" అందామె.

"నిన్నెక్కడ దింపను?"

"ముందున్న జంక్షన్‌లో దింపండి. అక్కడ నుంచి నేను నడిచి వెళ్ళిపోతాను" అందామె.

అతడు కారును పోనిచ్చాడు. జంక్షన్ దాటాక కారు ఆపాడు. ఆమె కిందకు దిగింది.

"మీకు చాలా థాంక్స్, సార్."

"నువ్వు చాలా అందంగా వున్నావు ఏ యువకుడైనా నిన్ను పెళ్ళాడేవాడు. ఎందుకిలా తయారయ్యావు?" అడిగాడతను.

"ఒక ధనవంతుడు నన్ను ప్రేమించేనన్నాడు. నా కన్యత్వాన్ని దోచుకున్నాడు. నన్ను నట్టేట వదిలేశాడు. నేనొక పతితనని అందరికీ తెలిసిపోయింది. మరే గత్యంతరం లేక యిలా జీవిస్తున్నాను."

కాస్సేపు మాట్లాడలేదు పటేల్.

తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. కామరాజు, అతడి ముద్దుల కూతురు రాధ పటేల్‌కి జ్ఞప్తి కొచ్చారు.

"మీకు జరిగింది విని చాలా విచారిస్తున్నాను. ధన మదంతో కొందరు ధనవంతులు ఎన్నో ఘోరకృత్యా

లను చేస్తారు. కాని ఎప్పుడో అప్పుడు వాళ్ళు శిక్ష అనుభవిస్తారు." అన్నాడతను.

ఆమె వెళ్ళిపోయింది. వెనక్కు తిప్పి కారును అతడు పోనిచ్చాడు.

9

డ్రాయింగ్ రూమ్ లోని లైట్లు ప్రకాశవంతంగా వెల్గుతున్నాయి.

హాంకాంగ్ లోని మోడీ గ్రూప్ ఆఫ్ యిండస్ట్రీస్ అధిపతి, అతడి సెక్రటరీ మిస్ మాధవి ఫోమ్ సోఫాల్లో కూర్చున్నారు.

ఎదురుగా కామరాజు, అతడి కూతురు రాధ కూర్చుని వున్నారు.

"నేను లండన్ వెళ్ళినపుడు మీ గ్రూపు గురించి పత్రికల్లో చదివాను. చాలా పెద్ద గ్రూపు మీది" అన్నాడు కామరాజు.

"నా తండ్రిపోయాక నేను అధిపతి నయ్యాను. కాని కంపెనీలను ఎలా నడపాలో నాకు తెలియదు. ఒకసారి మీరు హాంకాంగ్ వచ్చి నాకు మీ సలహాలివ్వాలి."

"తప్పక వస్తాను" అన్నాడు కామరాజు.

వాళ్ళిద్దరూ షివాస్ రీగల్ విస్కీ సేవిస్తున్నారు. రాధ, మిస్ మాధవి కాంపా కోలా తాగుతున్నారు.

"మిస్టర్ మోడీ, మీరిద్దరూ యిక్కడే నా అతిధులుగా వుండండి" అన్నాడు కామరాజు.

"అలాగే" అన్నాడు మోడీగా నటిస్తున్న పటేల్.

పటేల్ వేషం బాగా మారింది. గిరజాల జుత్తు. చిన్న గడ్డం. కళ్ళకు డార్క్ గ్లాసెస్. నుదురుమీద నల్లటి మచ్చ!

టైము పదికావస్తోంది. కామరాజు సెక్రటరీ మాధవితో ఏదో చెప్తున్నాడు. పటేల్ రాధ పక్కకు జరిగాడు. ఆమెతో మాట్లాడసాగాడు.

రాధ కుర్చీలోంచి లేచింది.

"నేను భోజనానికి వెళ్తున్నాను. ఎవరేనా వస్తారా?" అందామె.

"నా సెక్రటరీ పన్నెండు అయితేగాని డిన్నరు తినదు. నేను వస్తాను" అన్నాడు పటేల్.

"మీరు వెళ్ళి భోజనం చేయండి. మాధవీ, నేను తర్వాత తింటాం" అన్నాడు కామరాజు.

రాధతో పటేల్ వెళ్ళిపోయాడు. డైనింగ్ టేబుల్ ముందు కుర్చీల్లో కూర్చున్నారు. ఆమె తీయగా కబుర్లు చెప్తోంది.

"రాధా, నువ్వు హాంకాంగ్ రావాలి నీ తండ్రితో" అన్నాడతను.

"ఆ పట్నం గురించి యెంతో చదివాను" అందామె.

ఇద్దరూ తింటూ మాట్లాడుకుంటున్నారు.

"రాధా, నిన్ను చూశాక నాకు చాలా ఆనందంగా వుంది. వెంటనే పెళ్లాడమని అమ్మ నాకు రోజూ చెప్తూ వుంటుంది. కాని నేను యిప్పుడు కాదంటాను. నిన్ను చూశాక వెంటనే పెళ్లాడాలనిపిస్తోంది" అన్నాడతను.

అతడివైపు ఆమె కొంతసేపు మౌనంగా చూస్తూ వుండిపోయింది. అతడు చాలా ఆకర్షణీయంగా వున్నాడు.

"నాన్నతో మాట్లాడండి" అందామె.

"నువ్వు ఒప్పుకుంటే తర్వాత నీ తండ్రితో మాట్లాడతాను" అన్నాడతను.

ఆమె జవాబివ్వకుండా నవ్వింది. అతడామె చెయ్యి

పట్టుకుని నిమిరాడు.

భోజనం అయ్యాక యిద్దరూ ఆమె గదికి వెళ్లారు. హాలు, పడగ్గది అఖండంగా వున్నాయి.

సోఫాలో అతడి పక్కనే ఆమె కూర్చుంది. అమాంతంగా ఆమెను అతడు కౌగలించుకుని, పెదిమలమీద ముద్దెట్టుకున్నాడు.

"అంతా పెళ్ళయినాక!" అందామె.

"మన పెళ్ళిని యెవరూ ఆపరు. నాకు నచ్చిన పిల్లను నేను పెళ్ళాడ్తాను" అన్నాడతను వుద్రేకంతో.

టైమ్ పదకొండు దాటింది. తలుపును ఎవరో తట్టారు. ఆమె వెళ్ళి తలుపు తెర్చింది. తండ్రివైపు నవ్వుతూ చూసింది.

"మోడీ ఏడి?" అడిగాడు కామరాజు.

"నాన్నా, మేమిద్దరం ప్రేమించుకుంటున్నాం. నేనతడిని పెళ్ళాడ్తాను" అందామె.

"గుడ్, అలాగే పెళ్లాడు. మీ పెళ్ళి వైభవంగా చేయిస్తాను" అన్నాడు తండ్రి.

"ఐ లవ్ యు నాన్నా" అందామె.

"రాధా, యీ రాత్రి అతడు నీ గదిలోనే వుంటాడా?"

"మేం ఎన్నో విషయాలు మాట్లాడుకోవాలి. ఈ రాత్రి మాకు నిద్రపట్టదు" అందామె.

"రాధా, పెళ్ళికి ముందు అతడు తొందరపడకుండా జాగ్రత్తపడు. నువ్వు పెద్దింటి బిడ్డవు. నీకు ఏ ప్రమాదమూ రాకూడదు."

"మోడీకి నేనంటే యెంతో ప్రేమ. నాకే హానీ రాదు" అందామె.

"మాధవి ఎలా వుందో చూసి నేను నా గదికి పోతాను" అని కామరాజు వెళ్ళిపోయాడు.

10

వారం రోజులపాటు పటేల్ అక్కడే వున్నాడు. రాధ అతడితో అనేక చోట్లకు వెళ్ళివస్తూ వుండేది.

ఒకనాటి ప్రొద్దుటే అతడు కామరాజు ముందుకు నడిచాడు.

"మీరు రమ్మన్నారుట!" అన్నాడు.

"మీ పెళ్ళి విషయం మాట్లాడాలి!" అన్నాడు కామరాజు.

"మా యింటికి పెద్ద నేనే. అమ్మ పెళ్ళికి వస్తుంది. అంతా మీరు నాతో మాట్లాడితే చాలు" అన్నాడతను.

"వెంటనే ముహూర్తం పెట్టించనా?"

"నేను లండన్ వెళ్ళి తిరిగి వస్తాను. అక్కడ అర్జంటు పనుంది. నేను తిరిగివచ్చాక రాధను పెళ్ళాడ్తాను" అన్నాడు పటేల్.

కామరాజు అతడివైపు సూటిగా చూశాడు.

"అలాగే చేద్దాం" అన్నాడతను.

ఆనాటి మధ్యాహ్నం పటేల్, మాధవి విమానంలో వెళ్ళిపోయారు.

నాగ్‌పూర్ చేరుకున్నారు. ఒక జంక్షన్ లో డ్రయివరు కారును ఆపాడు. అతడామెకు ఒక కవరును యిచ్చాడు.

"మాధవీ, నువ్వు నాకు చాలా సహాయపడ్డావు. ఈ కవరులో యిరవై ఐదు వేలుంది. మళ్ళా నువ్వు రోడ్లమ్మట తిరగనక్కరలేదు" అన్నాడతను.

"మిమ్మల్ని ఈ జీవితంలో మరువను" అని ఆమె కార్లోంచి దిగింది.

దూరంగా నిలబడి వున్న డ్రయివర్ వచ్చి కారులో కూర్చున్నాడు. కారును పోనిచ్చాడు.

నెలలు గడిచిపోయాయి. కాని పటేల్ తిరిగిరాలేదు. అతడిచ్చిన లండన్ అడ్రెసుకు రాధ ఎన్నో ఉత్తరాలు రాసింది. కాని జవాబులేదు.

రాధ గర్భవతి అయ్యింది. గాభరాగా కామరాజు ఆమెవైపు చూశాడు.

"తొందరపడవద్దని నేను ముందే నిన్ను హెచ్చరించాను. నువ్వు నా మాట వినలేదు" అన్నాడు కామరాజు.

"ఆయన నన్ను మోసం చెయ్యరు నాన్నా. త్వరలో ఆయన వస్తారు" అందామె.

"అతడు వెళ్ళి మూడు నెలలు దాటింది. ఒక ఉత్తరం కూడా అతడు నీకు రాయలేదు. నిన్ను నిజంగా ప్రేమించినవాడు అలా వుండడు. ఇందులో ఏదో మోసం వుంది!" అన్నాడు కామరాజు.

"ఆయనమీద నాకు నమ్మకం వుంది నాన్నా" అందామె.

"నేనొకసారి హాంకాంగ్ వెళ్ళివస్తాను" అన్నాడతను.

"వెళ్ళిరా నాన్నా, అది మంచి పని" అందామె.

హాంకాంగ్ వెళ్ళి మూడు రోజులు తిరిగేలోపల కామరాజు తిరిగివచ్చాడు. అతని ముందుకు రాధ ఆత్రంగా వెళ్ళింది.

"ఏమైంది నాన్నా?" అడిగిందామె.

"వాడొక రాస్కెల్! హాంకాంగ్‌లోని మోడీ గ్రూప్ ఆఫ్ యిండస్ట్రీస్ అధిపతి అక్కడే వున్నాడు. తన పేరుతో ఎవడో వాడిని మోసం చేశాడని అతడు అన్నాడు. ఓడిపోయి, వెనక్కి తిరిగివచ్చాను" అన్నాడతను.

రాధ వెక్కి వెక్కి యేడ్వసాగింది. ఆమెవైపు కన్నీళ్ళతో చూశాడు కామరాజు.

"రాధా, నీకిలా అవుతుందని నేను కలలోకూడా అనుకోలేదు."

"నాన్నా, నాకు యిటువైన జీవించాలని లేదు!" అందామె.

"అలా అనకు రాధా! డాక్టర్ చంద్రన్‌కి ఫోన్ చేసి రమ్మంటాను. అబార్షన్ చేయిస్తాను" అన్నాడు తండ్రి.

ఆమె మాట్లాడలేదు. ఏడుస్తూనే వుంది. సోఫాలో ఆమె పక్కనే కూర్చున్న తండ్రికూడా ఏడుస్తున్నాడు.

అదే సమయంలో పటేల్ హుషారుగా గదిలోకి ప్రవేశించాడు. వాళ్ళవైపు నవ్వుతూ చూస్తున్నాడు.

"ఏమిటిలా ఏడుస్తున్నారు?" అడిగాడు.

"నా కూతురి జీవితాన్ని నాశనం చేశావు. మోడీ గ్రూప్‌కి అధిపతిగా నటిస్తూ యిక్కడికొచ్చి మమ్మల్ని మోసం చేశావు. రాస్కెల్, నిన్ను పోలీసులకు అప్పగిస్తాను" అని కామరాజు సోఫాలోంచి లేచాడు.

రాధ తండ్రిని ఆపింది.

"వద్దు నాన్నా! ఆయన యెవరైనా ఫరవాలేదు, నేనాయన్ని పెళ్ళాడ్తాను" అంది రాధ.

పటేల్ కోపంగా కామరాజువైపు చూశాడు.

"కామరాజుగారూ, నా మోసాన్ని గురించి మాట్లాడే ముందు మీరు చేసిన మోసాలను గురించి ఆలోచించండి!" అర్చాడు పటేల్.

"నేనెవర్నీ మోసం చెయ్యలేదు!"

పటేల్ తన గడ్డాన్ని తీసేశాడు. డార్క్ గ్లాసెస్ తీసి చేత్తో పట్టుకున్నాడు. నుదురుమీదున్న నల్లటి మచ్చను రుమాల్తో తుడిచేశాడు.

అతడివైపు కామరాజు ఆశ్చర్యంగా చూశాడు.

"మిస్టర్ పటేల్!"

"నేనే, పటేల్ని" అని అతడివైపు కోపంగా చూశాడు.

కామరాజు భయంగా అతడివైపు చూశాడు.

"నన్ను ఎక్కువగా తాగించి, నా భార్య గదిలోకి వెళ్ళి ఆమెను అనుభవించావు. తన పక్కనున్న మనిషి భర్తని ఆమె పొరబడింది. తర్వాత నిజాన్ని ఆమె గ్రహించింది. ఆమెను నేను ప్రేమించి పెళ్లాడాను. నాతో చెప్పకుండా ఆమె ఎక్కడికో వెళ్ళిపోయింది. నేను దుఃఖంలో మునిగి ఈదుతున్నాను. నా భార్య లేక నేను ఏడుస్తున్నట్టే నీ ముద్దుల కూతుర్కి సంభవించిన గతికి నువ్వు ఏడువ్! జీవితాంతం అలా యేడుస్తూనే వుండు!" అర్చాడు పటేల్.

"పటేల్, కామం నన్ను గుడ్డివాడిని చేసింది అనేక మంది భార్యలను ఆ విధంగా నేను మోసం చేశాను. ఇటువంటి పనులు యిటుపైన నేను చెయ్యను. నా కూతుర్ని పెళ్ళాడు ఆమె గర్భవతి!"

పిచ్చివాడిలా నవ్వాడు పటేల్

"అదే నాకు కావలిసింది! ఏడవండి! గుండెలు బాదుకు

చావండి!" అని అతడు బయటకు పరుగెత్తాడు.

కిందనున్న టాక్సీలో కూర్చున్నాడు. టాక్సీ బయటకు దూసుకుపోయింది.

11

సూర్యుడు అస్తమించాడు. తోటలో వున్న పూల మొక్కల పక్కన కూర్చుని పటేల్ వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు. తన పగ తీరింది! కాని సుజాత తనకు చిక్కలేదు! ఆమె ఈ లోకంలో వుందా, లేదా?

తోటవాడు విన్సెంట్ అటువైపు నడుస్తూ పటేల్ వంక చూశాడు.

"ఏమయిందయ్యా?" ప్రశ్నించాడు.

"ఏమీలేదు, వెళ్ళు" అన్నాడు పటేల్.

విన్సెంట్ వెళ్ళిపోలేదు అతడి దగ్గరకొచ్చాడు.

"లోపల కెళ్ళండయ్యా!" అన్నాడతను.

"ఇక్కడే బాగుంది."

"మీరు ఎందుకిలా వున్నారు?"

"నా భార్య సుజాత నన్ను వదిలి ఎక్కడికో వెళ్ళిపోయింది. ఆమె లేకుండా నేను జీవించలేను. ఆమె లేని ఈ లోకంలో నాకు వుండాలనిపించడంలేదు!" అన్నాడు పటేల్.

విన్సెంట్ కళ్ళమ్మట నీళ్ళు జలజల కారాయి.

"నాలా నువ్వూ ఏడుస్తున్నావు" అన్నాడు పటేల్.

పటేల్ చూపు విన్సెంట్ మీద కేంద్రీకృతమైంది. ఏదో చూసి అతడు ఉలిక్కిపడ్డాడు.

విన్సెంట్ చెయ్యి పట్టుకుని దగ్గరగా లాగాడు. అతడి షర్టును అమాంతంగా పైకెత్తాడు. షర్టు మాసి వుంది.

"సుజాతా, తోటమాలిగా యిక్కడ మారువేషంలో వుంటున్నావా?" అర్చాడు పటేల్ ఏడుస్తూ.

ఆమె ఏడుస్తూ అతడివైపు చూసింది.

"మీకు ఉత్తరం రాసి వెళ్ళిపోయాను. కాని మిమ్మల్ని వదల బుద్ధికాలేదు. నాగపూర్ వచ్చి మన తోటవాడిని కల్సుకున్నాను. తను పని మాని ఈ పనిని యిప్పించమన్నాను. అప్పటినుంచీ మిమ్మల్ని ఓ కంటితో గమనిస్తూ యిక్కడే వుంటున్నాను" అందామె.

అతడు లేచాడు. విన్సెంట్ లా నటించిన సుజాతను యింట్లోకి తీసుకువెళ్ళాడు.

"స్నానంచేసి బట్టలు మార్చుకురా! నీతో యెంతో మాట్లాడాలి" అన్నాడతను.

ఆమె బాత్‌రూమ్‌లోకి దూరింది.

మర్నాడు పొద్దుటే పటేల్, సుజాత టిఫిన్ తింటున్నారు. దినపత్రిక మొదటి పేజీలో ముద్రించిన వార్తను చూసి పటేల్ తృళ్ళిపడ్డాడు.

"సుజాతా, ఏం జరిగిందో చూడు!"

"ఏమైంది?" అడిగిందామె.

"రాధ నిన్న రాత్రి కోటీశ్వరుడైన కామరాజుని షూట్ చేసి చంపేసింది. తర్వాత ఆమె పోలీసులకు లొంగిపోయింది. తన తండ్రి చేసిన దుష్టచర్యలు మూలంగా తన జీవితం నాశనమయిందని ఆమె పోలీసులతో చెప్పింది" అన్నాడు పటేల్.

"దుష్టులు అలాగే చస్తారు" అంది సుజాత.

—:అయిపోయింది:—